**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.24-02-2017.**

# 4Th లయన్ యాప్ క్రొత్త వెర్షన్ విడుదల

ప్రజల సౌకర్యార్థం, విజయవాడ నగర పోలీసు వారచే విడుదల చేయబడిన **4Th లయన్ యాప్ ఈ రోజుకు లక్ష డౌన్‌లోడ్లను అధికమించింది.**

**గూగుల్ ప్లేస్టోర్‌లో ఈ యాప్‌కు 4.5 రేటింగ్‌తో, దేశంలోని అత్యంత ప్రజాదరణ గల పోలీస్ యాప్‌గా ఉన్నది.**

ఈ యాప్ ద్వారా మరిన్ని సేవలు ప్రజలకు అందించేందుకు గాను, దీనిని మరింత ఆధునీకరించి, మరిన్ని సౌకర్యాలతో క్రొత్త వర్షన్ ఈ రోజున విడుదల చేయడం జరిగింది. దీనిని అందరూ గమనించి, గూగుల్ ప్లే స్టోర్ ద్వారా 4th లయన్ యాప్‌ను అప్‌డేట్ చేసుకోవల్సిందిగా కోరుతున్నాము. **I.O.S** వెర్షన్ మరికొద్ది రోజులలో అందుబాటులోనికి తీసుకు రాబడుతుంది.

**4th లయన్ యాప్ క్రొత్త వెర్షన్‌లో ఈ క్రింది తెలుపబడిన సౌకర్యాలను క్రొత్తగా పొందుపరచడం జరిగింది:-**

⇨ హోమ్ పేజి డిజైన్ మార్చి మరింత ఆకర్షణీయముగా మరియు విజయవాడ నగర పోలీస్ వారి వెబ్‌సైట్ వివరాలను చూపించడం జరిగింది.

⇨ "పబ్లిక్ ఇన్ఫర్మేషన్"లోని పోలీస్ స్టేషన్ ఆప్షన్ నందు ఆ స్టేషన్ కాంటాక్ట్ చేయడానికి ఫోన్ నెంబర్ మరియు పోలీస్ స్టేషన్ ఉండే ప్రాంతాన్ని మ్యాప్‌లో చూపించబడింది.

⇨ విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలోని అధికారుల వివరాలు మరియు వారి ఫోన్ నెంబర్లు పొందుపరచి మరియు సులభంగా వారిని ఫోన్ ద్వారా సంప్రదించే అవకాశం కల్పించడం జరిగింది.

⇨ లైవ్ ట్రాఫిక్‌లో బ్లాక్ స్పాట్స్ అనగా రహదారులలో వివిధ ప్రాంతంలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలు వివరాలను చూపడం జరిగింది. ఈ సమాచారాన్ని ఉపయోగించుకుని రహదారులలో బ్లాక్ స్పాట్స్ వద్ద జాగ్రత్తగా ప్రయాణం చేయవచ్చు. అంతేగాక ఏదైనా ప్రమాదం జరిగిన ప్రాంతం నుండి దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌కు ఎంత దూరం, మరియు దగ్గరలోని హస్పిటల్‌కు ఎంత దూరం అనే వివరాలను పోందుపరచడం జరిగింది. రాబోయే వెర్షన్‌లో దీనిని మరింత మెరుగుపరుస్తాము.

**(మిగతా... 2వ పేజిలో..)**

**ఈ యాప్ యొక్క ప్రత్యేక సర్వీసులు:-**

➩ ఈ యాప్‌నందు మహిళా భద్రత కొరకు ప్రత్యేకంగా పోందుపరిచిన "ట్రాక్ మై ట్రావెల్" (గమన ప్రత్యక్ష వీక్షణ) మరియు ఎస్.ఒ.ఎస్, ఏదైనా ప్రమాదాన్ని ఉహిస్తే, యాప్ నందు ఈ బటన్‌ను నొక్కడం వల్ల, వెంటనే పోలీసులు అప్రమత్తమై, మీరుఉన్న ప్రాంతానికి అతి తక్కువ సమయంలో చేరుకుని మిమ్మల్ని రక్షిస్తారు.

➩ విజయవాడ నగరం మరియు దానిచుట్టు ప్రక్కల ప్రాంతాలు నవ్యాంధ్రప్రదేశ్ రాజధానిగా రూపుదిద్దుకుంటున్న తరుణంలో ఎంతోమంది జీవనోపాధి కోసం, ఉద్యోగరిత్యా మరియు ఇతర కారణాలపై ఈ ప్రాంతానికి వచ్చి స్థిరపడుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో ఇంటి యజమానులు వారి ఇంట్లో అద్దెకు వచ్చేవారి లేదా క్రొత్తగా పనులలో కుదురుకునే వారు, డ్రైవర్లుగా చేరే వారి వివరాలను పొందుపరిచి 4th లయన్ యాప్ లోని " వెరిఫికేషన్" ఆప్షన్ ద్వారా పంపిన యెడల విజయవాడ పోలీసులు వారి గురించి విచారించి, వారి వివరాలను సంబంధిత దరఖాస్తుదారునికి తెలియజేస్తారు. ఈ సౌకర్యం వలన, మంచివారని, పనిలోకి తీసుకోవడం లేదా, సరైన వారికి ఇల్లు అద్దెకు ఇచ్చుకోవడం చేసి, వారి వల్ల ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసుకోవచ్చు.

➩ ఇవే కాక మీరు ఎప్పుడైనా ఊరు వెళ్ళినప్పుడు, మీ ఇంటి వివరాలను వెకేషన్ ఇన్ఫర్మేషన్‌లో పొందుపరిస్తే, ఆ ఏరియాలలో పోలీసు బీటు వారు గస్తీని ఏర్పాటు చేస్తారు.

**ప్రజలందరూ, ఈ యాప్‌ను మరింత విరివిగా ఉపయోగించుకుని, విజయవాడ పోలీసు వారు ప్రజలకు మరిన్ని సేవలు అందించడానికి అవకాశము కల్పిస్తారని ఆశిస్తున్నాము.**

---xx---